

కాలింగ్‌బెల్ గణగణ మనటం' గడియారం అయిదు కొట్టటం ఒక్కసారే జరిగాయి.

శారద కొంచెం కంగారుపడింది.

'నా అతిథి కాలంకంటే ముందుగా పరుగెడుతున్నాడే!' అంటూ ఫ్లవర్‌వేజ్‌లో రంగురంగులపూలు సర్ది టేబిలుమీద వుంచింది. సరిగ్గావున్నాయో లేవోనని కర్టన్లవంక ఓమారుచూసి తృప్తిపడ్డట్టు తల నిలువునా ఆడించింది.

'ఆరుగంటలకు వస్తానన్న వ్యక్తి గంట ముందుగానే వచ్చినట్టున్నాడు.

సరే!...తలుపుతియ్యి—రిసీవ్ చేయటానికి నేను సిద్ధంగా వున్నాను!

అని హెయిర్ పిన్ను సరిచేసుకునేసరికి మరోసారి గంట గణాగణమంది.

తలుపుతీసిన శారద ఆశ్చర్యంతో కంటి రెప్పలు రెండుసార్లు టపటప లాడించి పకపకమంది.

ఆ వచ్చింది మేం ఎదురుచూసిన అతిథి కాదు.

అది పక్కింటి పరమానందంగారు.

ఆయన లోపలికివస్తూ 'ఎవరికోసమో ఎదురు చూస్తున్నట్టున్నారు.

'నాకోసం కాదని తెలుసు. పానకంలో పుడకలా ప్రవేశించినందుకు క్షమించండి...నిన్నట్నుంచి మిమ్మల్ని కలుసుకుని ఓ ముఖ్యమైన విషయం చెప్పాలనుకుంటున్నాను ... మీకు తీరికవుంటే ..ముకి' అన్నారు.

'మీ వినయవిధేయతలకు చాలా సంతోషించాను. ఇలా వచ్చి కూర్చోండి. శారదా! ... ..పరమానందంగారు కొంచెం డల్‌గా వున్నారు. ఓకప్పు స్పెషల్ కాఫీ తీసుకురా—సాగోడు వినేముందు నా ప్రశ్నలకు సూటిగా సమాధానం ఇవ్వండి. రవణ నాలుగురోజులుగా కనిపించటం లేదేం?... స్కూలుఫైనలు పరీక్షా ఫలితాలు వచ్చాయి కదా! ... లతనికి క్లాసు వచ్చిందా?... నాకు మిఠాయి ఇచ్చాడుకాదు...నాతో చెప్పకుండా ఎలా వుండగలిగాడో ఆశ్చర్యంగా వుంది.'

పరమానందం విషాదంగా నవ్వారు. నాకు కొద్దిగా భయంవేసింది.

ఒకవేళ రవణమరి ఫెయిలయ్యాడేమో!... ఛ!...అలాంటిది ఎన్నటికీ జరగదు. రవణ లెక్కల్లో వెనకంజ వేసేవాడు. మూడు నెలలుగా తరిఫీదు తీర్చించుకున్న తరువాత అలాంటి అవకాశం ఏ మాత్రం లేదు...ఒక వేళ వంటో బొగాలేదేమో!...పరమానందంగారికి రవణ ఒక్కగా నొక్క కొడుకు. కాస్త ముక్కుచీదినా గడగడ లాడిపోతారు.

'ఆ సంగతే మీతో చెబుదామని వచ్చాను. అతను పాసయ్యాడు. క్లాసుకూడా వచ్చింది.. కాలేజీలో చేర్పిద్దామనుకున్నాను...కాని...'

'కాని?...' అని శారద కాఫీ నందించింది.

'కాని, తనకు కాలేజీ చదవాలని లేదంటాడు...ఎందుకో, పై చదువంటే చలిజ్వరం వచ్చినట్టుందట!...ఎన్నివిధాల ప్రయత్నించినా, కాలేజీకి, అతనికి మధ్యవున్న వైరం ఏమిటో కనుక్కోలేక పోయాను. వ్యాధి ఏమిటో నిర్ణయిస్తేనేకదా మందివ్వటానికి—ఇంటో అందరం చెప్పిచూశాం—బెదిరించానుకూడా—కాని, నా అభిమతం మిల్లీమీటరంత కూడా ముందుకు సాగలేదు.'

'మరి ఏంచేద్దామనుకుంటున్నాడు?' అని ఆశ్చర్యపోయింది శారద.

'వ్యాపారం చేస్తానంటాడు......అంటే నాదగ్గర తరిఫీదు పొందుతాడట—కాలేజీ చదువులు చదివి ఉద్యోగం అనేపేరుతో స్వేచ్ఛమైన ఆత్మకు బానిసత్వం అంటగట్టడట— ఇవి వాడిమాటలు సుమండీ,'

నామనసు కొద్దిగా తేలికపడింది.

'మై గాడ్!...ఏదోవైపరీత్యం జరిగిందని భయపడ్డాను...ఇంతేకదా! అతనికి చదువుకోటం ఇష్టంలేకపోతే మనం నిర్బంధించకూడదు...అతని దారికి అడ్డం పడకండి. మీక్కూడా సాయపడతాడు. అనుకున్నదానికంటె ముందుగా వ్యాపారం అతనికప్పగించి మీరు హాయిగా విశ్రాంతి తీసుకోవచ్చు—'

'మీ అభిప్రాయం సరైందికాదు. వ్యాపారం ఓ విద్య—స్పెషలైజ్డ్ ఆర్ట్—దానిక్కూడా కొంత విద్య, సంస్కారం అన్నీ అవసరం. కాలేజీలో చదువుకుంటే మనసు వికసిస్తుంది. మంచి, చెడూ—రెండూ ఎదురవుతాయి కనక ఏదికావాలో ఎన్నుకునే శక్తివస్తుంది...అందుచేత మీరతనికి నచ్చచెప్పండి...మీమాట కాదనడు. కుర్రతనంలోని వాగుడికి తలాతోకాలేదు. ఆకారం అసలేలేదు.

పరమానందంగారు ఎందుకొచ్చారో అప్పుడుకాని అర్థంకాలేదు. ఆయనన్నట్టు రవణ నేను గీచినగీటు దాటడు—అది నిజం—రవణకు నామీదున్న గౌరవాభిమానాల్ని కొలిచేందుకు కొలతబద్దలేదు.

రవణ లెక్కల్లో చాలావీక్ — నాలుగు నెలలపాటు ఇస్త్రీవేసినట్టు తరిఫీదిస్తే సెలక్షను పరీక్షల్లో నూటికి ఎనభై మార్కులు గుంజుకున్నాడు. అతను నామాటను మకుటంలా పూజిస్తాడు. ఉదయం ఏడుగంటలక్కాని నిద్రలేవని రవణ 'కొంచెం పెందలాడే లేచిచదువుకుంటే బాగుంటుంది' అన్నంతమాత్రాన అయిదింటికే లేస్తున్నాడు. వారానికి రెండు సినిమాలు చూసిన రవణ నా సలహామీద సినిమాలు చూడటం మానుకున్నాడు......ఇదంతా భయంతోనూ, బలాత్కారంతోనూ కాదు...అతని మనస్థితిని ఎనలైజ్ చేస్తే, నామాట వినటం, నన్ను తృప్తిపరచటం—అతనికో మహదానందాన్ని ఇచ్చినట్టు కనిపిస్తుంది.

'నా మాటకు జవాబు ఇచ్చారుకారు—' అన్నారు పరమానందం.

'ఈ ఒక్కవిషయంలో నన్ను క్షమించండి—మన అభిప్రాయాలను ఒకరిమీద రుద్దటం ఉభయపక్షాలకూ మంచిదికాదు.'

పరమానందం తెల్లబోయారు.

మీ మాటలు చిత్రంగా వున్నాయండి!... అతనింకా చిన్నకుర్రాడు. తనకేదికావాలో తెలుసుకోలేనిప్రాయం. అనుభవంవున్న మనం నిర్ణయించాలి...'

'నేను ముందే చెప్పాను. ఈపని నావల్ల కాదు.'

ఇంతకటువుగా నేనెప్పుడూ మాట్లాడటం ఎరుగని శారద మబ్బుపట్టిన ఆకాశంలా చూసింది.

పరమానందంగారి మనసు గాయపడిందని నాకు తెలుసు. కాని ఏంచేయను?

'మిమ్మల్ని శ్రమపెట్టినందుకు క్షమించండి...వస్తాను—' అని వెళ్ళిపోయారు. శారద మూతి ముడుచుక్కూర్చుంది...నవ్వుకున్నాను.

'నువ్వు కోపగించుకోటంలో తప్పేమీ లేదు. నేను చెప్పేదంతా విన్నాక, నాప్రవర్తన సరైందని ఒప్పుకోక తప్పదు.'

'కాశీమజిలీకథ వినేందుకు, కుర్రకారు వుబలాటపడ్డట్టు శారద నాముందు కూర్చుంది.

'రవణను చూసినప్పుడల్లా నాకు గోపాలం జ్ఞప్తి కొచ్చేవాడు......ఆకారంలో ఇద్దరికీ పోలికలేక పోయినా, మాటతీరు, అభిప్రాయాలు, గుణగణాలు — వీటిలో ఇద్దరి మధ్య ఎంతో సాన్నిహిత్యం వుంది.

బి. ఏ. పూర్తయ్యాక, అందరికీ మల్లే వుద్యోగంకోసం తిరిగితిరిగి, కాళ్ళరిగి, తల తిరిగి కూలబడుతుంటే ఓ పల్లెటూళ్ళో మేష్టరుగిరి వచ్చిపడింది. గుడ్డిలో మెల్లన్నట్టు ఎగిరి అందుకున్నాను. స్కూలు ఫైనలువరకూ లెక్కలు బోధించటం నావిధి. అప్పుడే నాకు గోపాలం కనిపించాడు. నలభైమంది విద్యార్థుల్లో అతను నన్నెక్కువగా ఆకర్షించాడు. అందుక్కారణం అతను శ్రీమంతుడనికాదు — చదువుల్లో పై అంతస్థులో వున్నాడనీకాదు—ఫలానా అని చెప్పలేను—సన్నగా, పొడుగ్గా వుండేవాడు. ఆనందంతో కలిగిన అనురాగం, ఆత్మతృప్తి కళ్లల్లో కనిపించేవి.

'క్లాసులో లెక్కలు అర్థంకానివారు, నాదగ్గరకి వస్తే బోధపరుస్తాను, అని ఓనాడు క్లాసులో ప్రకటించాను. ఫీజులేకుండా ప్రైవేటు చెబుతా నన్నందుక్కాబోలు అందరూ ఆశ్చర్యంగా చూశారు.

ఆ సాయంత్రం గోపాలం బెదురుబెదురుగా పుస్తకాలతో ప్రత్యక్షమయ్యాడు, లోపలకు రమ్మని కూర్చోమన్నాను. మొదటి రెండు నిమిషాలు అతనినోటంట ఒక్కమాటకూడా బయటపడలేదు. దిక్కులుచూస్తూ నిలబడ్డాడు. చివరకు ధైర్యం తెచ్చుకుని లెక్కలు చెప్పించుకోటానికి వచ్చానన్నాడు. తనకు నూటికి ఇరవైకంటె ఎక్కువ మార్కులు ఎప్పుడూ రాలేదన్నాడు.

అదే మాపరిచయానికి మొదలు.

ఆనాటినుండి గోపాలం తరచు వచ్చేవాడు. మొదట్లోవున్న బిడియం క్రమంగా కరగిపోయింది. ఊళ్ళో వున్న వ్యక్తుల్ని గురించి, స్కూల్లో విద్యార్థుల మనస్తత్వాన్ని గురించి వర్ణించేవాడు. అతని మాటలు వింటుంటే ఒక్కోసారి మనస్తత్వ వేత్తలా కనిపించేవాడు.

రవణకు మల్లే గోపాలంకూడా, మూడు నెలల్లో లెక్కల్లో ఎనభైమార్కులు సంపాదించాడు. రోజులు తెరవెక్కి పోయినకొలదీ, అతనికీ నాకూ మధ్యవున్న ఆత్మీయత అంతరంగంలో జీర్ణించుకుపోయింది. మా యిద్దరికీ వున్న అనుబంధం అంతులేని కాలంలా నిలిచిపోయింది. ఒకసారి నాకు జ్వరంవస్తే రాత్రింబగళ్ళు నాదగ్గరే వుండి సపర్యలు చేశాడు.'

గడియారం మరో అరగంట ముందుకు పరుగెత్తి తను ఎక్కడున్నదీ ప్రకటించింది.

గోపాలం స్కూలుఫైనలు ప్యాసయ్యాడు.

రీక్షా ఫలితాలు వచ్చినరోజున అతని తలి దండ్రులు నాకు బుట్టెడు మామిడిపళ్ళు పంపించారు...ఆ తియ్యదనం చేదులోకి దిగి, ఇవరకు విషంగా మారి నన్ను దహించి వేస్తుందని నేను కలలోకూడా అనుకోలేదు.

'ఇంక ఏం చెయ్యదల్చుకున్నావ్?' అనడిగాను.

అతను నవ్వి వూరుకున్నాడు.

ఆ తరువాతి పదిరోజులవరకూ కంటికి కనిపించలేదు. ఇంత దీర్ఘకాలం మేం కలుసుకోకుండా వుండటం ఇదే మొదటిసారి—

ఆ సాయంత్రం ఏదో పుస్తకం చదువుతుంటే, గోపాలం తండ్రి సుబ్బన్న దండంపెట్టి నాకెదురుగా నేలమీద కూర్చున్నాడు.

ఏమిటి సంగతన్నట్టు చూశాను.

'ఏదో తమ దయవలన గోపాలం గట్టెక్కాడు. అతన్ని కాలేజీలో చదివిద్దామనుంది. తమరేమంటారు?'

'ఇందులో అడుగటానికేముంది?...తప్పకుండా చదివించాల్సిందే! కాకినాడ కాలేజీలో చేర్పించండి. వారానికోసారి మిమ్మల్నందర్నీ వచ్చి చూసిపోతుంటాడు—'

'నేనూ అలాగే అనుకొన్నానండి .. వాడిక చదవనంటాడండి. కాలేజీ అంటే వినటే కిట్టదట—'

'అయితే ఏం చేస్తానంటాడు?'

'వ్యవసాయం...' సుబ్బన్న ఏడుస్తున్నాడనిపించింది.

పొగమంచు

'ఎవరికి ఏ వృత్తిలో అభిలాషవుంటే ఆ వృత్తిలో రాణించటం మంచిది...' అన్నాను.

'మీరిలా అంటే ఎలాగండి?... నేను మిమ్మల్ని నమ్ముకుని వచ్చాను. నేను అయిదో క్లాసుదాకా చదివి, ఇక చదువొద్దని మొండికెత్తి ఇలా అయ్యాను. పెద్దవాడు కూడా నాలాగే చదువుసంధ్యలు లేక వ్యవసాయంలో పడ్డాడు. ఉత్తరంముక్క రాయాలంటే పరాశ్రయం తప్పదు.....మా కుటుంబంలో ఒక్కడైనా పైచదువులు చదివి ఉద్యోగం చేయగా చూడాలని ఆశ...నేను చెబితే వినడు. పైగా నా కుపదేశం చేయటం మొదలుపెట్టాడు.'

సుబ్బన్నను చూస్తే జాలేసింది.

ఆ సాయంత్రం గోపాలం వచ్చాడు. ఎలాంటి కట్టడానికైనా పునాది ఎలా అవసరమో, అలాగే ఏ వృత్తికైనా చదువు, సంస్కారం అవసరమని వివరించి చెప్పాను.

'మేష్టారు! .అందరూ చదువుకుని వుద్యోగాలు చేస్తే పంటలెలా పెరుగుతాయండి?.. మనదేశపు జనాభా నానాటికీ పెరిగిపోతోంది మనం విదేశాలనుండి తిండిగింజలు దిగుమతి చేసుకుంటున్నాం. దేశం స్వయం సమృద్ధిగా వుండాలంటే కొందరు వుద్యోగాలు చేయటం మానక తప్పదు. అన్నీ తెలిసిన మీరే ఇలా అంటే ఎలా?...' అని ఎదురు ప్రశ్న వేశాడు.

నేను తెల్లబోయాను...అతనివంక పరీక్షగా చూశాను. పద్దెనిమిది సంవత్సరాలు నిండాయి. అంతే—ఈ స్వల్ప వయసులో అతను, దేశాన్ని చీడపురుగులా దొలిచివేస్తున్న సమస్యను ఎంతబాగా అర్థం చేసుకున్నాడు?

'నువ్వన్నది నిజమే!...కాదనను కాని నిన్ను పెంచి పెద్దచేసిన తల్లిదండ్రులకు ఋణపడి వున్నావు. వారిమనస్సు కనుగుణంగా నడుచుకుంటే ఆ ఋణం తీరినట్ట వుతుంది.'

గోపాలం అంత తేలిగ్గా ఓటమిని అంగీకరించే రకం కాదు.ఏదో అనబోయాడు.

'నాతో నువ్వు వాదించక్కర్లేదు. నువ్వు చదివి తీరాల్సిందే—అన్ని కోణాల్లోంచి ఆలోచించి, ఈ నిర్ణయానికి వచ్చాను... ఔను—కాదు—ఈ రెండింటిలో ఏదో ఒకటి చెప్పు— అంతే—?'అని సంభాషణను తుంచివేశాను.

'సరేనండి...' అన్నాడు.

ఆ మర్నాడు ఇద్దరం కాకినాడ వెళ్ళివచ్చాం. అతనికి సబ్జెక్టులు పైనలులో మార్కులు బాగాలేనందున కాలేజీలో ప్రవేశం దొరకటం కష్టమని కనీసం నలుగుర్ని కనుక్కుని తెలుసుకున్నాం. ఎందుకైనా మంచిదని భీమవరం, రాజమండ్రి కాలేజీలకు కూడా దరఖాస్తులు రాసివచ్చాం.'

శారద గడియారంవంక చూసింది

'మీ అతిథి పదిహేను నిమిషాల్లో వచ్చేస్తాడు...మీ కథ పదినిమిషాల్లో ముగించేయాలి.' అని హెచ్చరించింది.

వంటాయన, బిస్కట్లూ, మిక్చరూ తీసుకొచ్చి ప్లేట్లలో సర్ది టీపాయ్ మీదుంచాడు.

గోపాలానికి భీమవరం కాలేజీలో చోటు దొరికింది...తతిమా రెండు కాలేజీలూ మౌనంగా వుండిపోయాయి. అతని తలిదండ్రులు కొడుకును విదేశాలకు పంపుతున్నట్టు బాధపడ్డారు. పుట్టినప్పట్నుంచి, ఈ నాటివరకూ కొడుకును విడిచివుండలేదట. గోపాలం మాత్రం ఎప్పటిలాగే వున్నాడు.

కాలేజీలో చేరాక రెండు మూడుత్తరాలు రాశాడు. అక్కడి వాతావరణానికి, తనకూ మధ్యవున్న భేదం కొద్దికొద్దిగా తగ్గుతుంది మధ్యవున్న భేదం కొద్దికొద్దిగా తగ్గుతోందని. తను బాగా చదువుకుంటున్నానని రాశాడు...తలిదండ్రులు మాత్రం, తనను చూసేందుకు, నెలకోసారైనా వచ్చిపొమ్మని వుత్తరాలు రాశారు. ఈ విషయం తెలిశాక



పొగమంచు

వారిని మందలించాను. అతనితో పరివర్తన తీసుకురావాలంటే వారికి దూరంగా వుండి తీరాలన్నాను.'

కాలింగ్‌బెల్ గణగణ మంది.

'ఏకా అతిధికి ఇండియన్ స్టాండర్డ్ టైంలో ఎంత నమ్మకం!' అంటూ తలుపు తీయబోయింది. నేను ముఖం మీదికి చిరునవ్వు తెచ్చుకుని, సుస్వాగతం పలికేందుకు సిద్ధపడ్డాను.

శారద తలుపుతీయటం, ఫెడీమని మూయటం ఒక్కసారే జరిగాయి.

'ఎవరో అడుక్కునేవాడు...నాగరికత పెరిగినకొలదీ ఈ వర్గానికి చెందినవారు 'అమ్మా! అయ్యా! బిచ్చం పెట్టండి.' అనరు—ఎవరో డాక్టరు—ఎం. ఎల్. ఏ.—లేక వోడిపోయిన పదివోత్తముడు సంతకం పెట్టిన అప్పీల్ చూపించి వళ్ళికిలిస్తారు. ఫలానా మనిషికి డజను సంతానం. ఎం. ఏ. చదివాడు. పసందైన వుద్యోగం చేశాడు. నాలుగుమేడలు, మూడు కారులూ వుండేవి. దురదృష్టంకొలదీ ఇలా అయిపోయాడు. అతని కూతురికి పెళ్ళి—లేక కొడుక్కి చదువు చెప్పించాలి...సాయపడండి. అని...

శారద వినుగా నాకెదురుగా కూర్చుని 'కథ పూర్తి చేయండి' అంది.

'నువ్వు అస్తమానం "కథ—కథ" అంటే నాకు చెడ్డకోపం వస్తుంది. ఇది నిజంగా జరిగింది.'

'తప్పు—ఇకముందు అలా అనను—' అని ...

చెంపలు వాయించుకుంది.

'ఓనాడు సాయంత్రం. గోపాలం హాఠాత్తుగా నాగదికి వచ్చాడు. 'ఏవోయ్!...ఎప్పుడొచ్చావ్?... ఈ వేళ వుదయం కూడా నీకా నాన్నను చూశాను. నీ రాకగురించి ఏమి చెప్పలేదే!' అన్నాను.

'నేను వస్తున్నట్లు ఎవరికీ తెలియదండి. ఉన్నట్టుండి వచ్చేశాను—అంతే' అన్నాడు.

సంధ్యాకాలంలో ఆకాశం క్షణానికో రంగు మార్చినట్లు, అతని ముఖంలో భావ పరంపరలు సముద్రతరంగాల్లా దొర్లిపోయాయి.

'బాగా చదువుకుంటున్నావా?...క్వార్టర్లీ పరీక్షలైపోయాయా? నేను కాలేజీ విడిచిపెట్టిన ఈ మూడు సంవత్సరాల్లో విద్యార్థుల మనస్తత్వాలు, పోకడలు ఎలా మారాయో తెలుసుకోవాలని కుతూహలంగా వుంది.' అన్నాను.

'మేష్టారూ!...మీతో ఓవిషయం చెప్పాలి. నన్ను క్షమిస్తానంటే చెప్తాను.'

'నేను క్షమించినంత మాత్రాన నీ అభిమతం నెరవేరుతుందా?' అని ఎదురుప్రశ్న వేశాను.

గోపాలం సూటిగా జవాబివ్వలేదు.

'నేను కాలేజీ మానేశానండి—పెట్టెబేడాతో భీమవరం వదలి వచ్చేశాను. నాకు చదువుకోటానికి మనసు కలసిరావటంలేదు ...అదీకాక, ఇంటిని గురించి బెంగగావుంది.'

గోపాలం భయంతో వణకుతున్నాడేమో ననిపించింది.

'నేను అనుకున్నంతపని చేశావ్. ఇప్పుడు నీకు పద్దెనిమిది సంవత్సరాలు—నువ్వు వందేళ్ళు బతుకుతావనుకో—అతి మహా ఐతే ఇరవై రెండు సంవత్సరాలు నీ తలిదండ్రులు వల్లో బజ్జోగలవా?...ఏదో ఒకనాడు వాళ్ళు నీకు అందనిచోటికి దూరంగా వెళ్ళిపోతారు—బహుశ నువ్వుకూడా అప్పుడు గాలిలో కలిసిపోతావు గావోలు'

అతను మాట్లాడకుండా తలవంచుకుని నిలబడ్డాడు.

నాకు ఏంచెయ్యాలో తెలిసిందికాదు. ఇతనితో తర్కబద్ధంగా వాదించి లాభంలేదు.

'నువ్వింతటి తెలివితక్కువ దద్దమ్మవని, ఆడదానికున్న మనోధైర్యం, స్థిరత్వంకూడా లేదని ముందే తెలిసివుంటే నీ విషయంలో జోక్యం కలుగజేసుకునేవాణ్ణి కాను. నువ్వు వ్యవసాయమే చేస్తావో, వడియాలుచేసి అమ్ముతావో నాకెందుకని వూరుకునేవాడిని. నీ కోసం పడినపాట్లు మరో విద్యార్థికోసం పడివుంటే నా శ్రమకు తగినఫలితం లభించేది...కాలేజీచదువు నీకెందుకు నచ్చదు? అదేమన్నా బ్రహ్మరాక్షసా?... మొదట్నుంచి నువ్వు ఓవిధమైన అసహ్యతను కల్పించుకుని, పెనుభూతంలా దాన్ని పెరగనిచ్చి, ఇప్పుడది నిన్ను మింగేయటానికి వస్తుందని భయపడుతున్నావు. నువ్వు పట్టి పిరికిపందవు కళ్ళులేనివాడికి ప్రపంచపర్యటన లెందుకు? నువ్వు ఎలా తగులడ్డా నాకు బాధలేదు... ఇక్కణ్ణుంచి వెళ్ళిపో' అనరిచాను. కన్నీరు చెంపలవీాదుగా ప్రవహించింది.

వెక్కివెక్కి ఏడవనారంభించాడు.

'మేష్టారూ!...ఇలా మాటల్తో నన్ను చంపకండి...'

'గోపాలం!..ఏడ్చి ఏం లాభం? నా మాట మీాద గౌరవం వుంటే మళ్ళా వెళ్ళి కాలేజీలో చేరు. ప్రిన్సిపాలు ఏమైనా అంటే నా కుత్తరం రాయి. పరిస్థితులు వివరించి సాయపడతాను....అంతేకాదు....నువ్వు లన్నిసబ్జక్టుల్లో నూ పాసవ్వాలి. లేకపోతే నీముఖం నాకు చూపించకు. మనం అపరిచితులమనుకో.'

గోపాలం వెళ్ళిపోయాడు.

అంత కటువుగా మాట్లాడనందుకు బాధపడ్డాను. మంచిమాటల్తో అతని మనసు



మార్చలేను. అతనికి నామీదుండే అనంతమైన గౌరవాభిమానాన్ని పనిముట్టుగా వుపయోగించుకోటంకంటె గత్యంతరం కనిపించలేదు... వెలుగును చేరుకునేందుకు చీకట్లోంచి వెళ్ళినా ఫరవాలేదని నన్ను నేను వూరడించుకున్నాను.'

గడియారం గమ్యస్థానం చేరినత్తప్తిలో, విజయదర్పంలో ఆరుసార్లు జయభేరి ప్రయోగించింది.

'అన్నమాట అక్షరాలా నిలబెట్టుకునే సేవారున్నంతవరకూ మనదేశం బాగుపడదు.... దేశ సౌభాగ్యానికి దోహదం చేస్తున్న మీ అతిధికి ధన్యవాదాలు—' అంది హేళనగా శారద.

ఆ తరువాత గోపాలం ఒకటి రెండు సార్లు సెలవులకు వచ్చాడు. ఎప్పటిలాగే వున్నాడు. అర్థ సంవత్సరం పరీక్షల్లో ప్యాసయ్యానన్నాడు. మనిషి వుత్సాహంగానే కనిపించాడు.

ఏప్రిల్‌నెల వచ్చింది. నేను ట్రెయినింగ్ ప్యాసవలేదు కనుక, మేష్టరిగిరి నిలుస్తుందా అన్న ప్రశ్న ఎదురైంది. హెడ్మాష్టారు హామీ యిచ్చినా, నిజం అందకుండా దాక్కుంది.

ఓనాడుదయం సుబ్బన్న పరుగెత్తుకొచ్చాడు. అతను ఓక్షణం భయంతో గజగజ లాడాడు. మరోక్షణం పిచ్చివాడిలా చూశాడు. జుట్టు పీక్కున్నాడు.

'మేష్టారూ!... కొంప మునిగింది!... దీపం ఆరిపోయింది. అయ్యో!...ఇంక నేనేంచేయను? —నా కింకెవరు దిక్కు?'

అతను భోరుమన్నాడు.

'ఇంతకూ ఏమైంది' అని గద్దించాను.

సుబ్బన్న ఓ టెలిగ్రాం అందించాడు. చదవగానే గుండె ఆగినట్లైంది.

అది భీమవరంనుండి, గోపాలం రూంమేటు ఇచ్చిన టెలిగ్రాం. గోపాలం విషంపుచ్చుకొని, ప్రమాదస్థితిలో ఆస్పత్రిలో వున్నాడట—చివరిసారిగా చూడాలనుంటె వెంటనే వెళ్ళాలిట—నేను కూలబడిపోయాను. అంతా శూన్యంగా కనిపించింది.

'గోపాలాన్ని చంపిందెవరు?...' అన్న ప్రశ్న ఆకాశమంత ఎత్తున ఎదురుగా నిలబడి వికటంగా నవ్వింది. భయంకరంగా కళ్ళు అటూయిటూ కదిపింది... ఆ నవ్వు వినలేక చెవులురెండూ గట్టిగా మూసుకున్నాను.

'మేష్టారూ!..నా గోపాలాన్ని జాతికుండగా

వుడ్‌వార్డ్స్‌తో

మీ శిశువును ఆరోగ్యంగాను, ఆనందంగాను వుంచండి

వుడ్‌వార్డ్స్, కడుపునొప్పి, పుల్లదనం, కడుపు ఉబ్బరం, పళ్లొచ్చేయునపుడు కలిగే జబ్బులకు తక్షణ నివారణ కలిగించును. వుడ్‌వార్డ్స్ గ్రైప్ వాటర్‌ను సర్వదా సిద్ధంగా వుంచుకోండి!



LPE-Aiyars. F. 10 TL

రు. 20 కి గడియారములు పొందండి

మా నే క్రొత్తగా కనిపెట్టబడిన స్కీముద్వారా రు. 147/—విలువగల మా రోమర్ పాపులర్ వాచీని రు.20 లకే పొందండి. నేడే మీ ఆర్డరు పంపండి.

Romer Agencies, (APTW 15)
Box 1441, DELHI 6.

పుస్తకములు

5 పుస్తకముల సెట్టు రు. 5–50.

(1) కొక్కోకశాస్త్రం (2) సుహాగ్ రత్ (3) చుంబన పద్ధతులు, (4) 84 ఆసనములు, (5) రహస్యఫోటో ఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/–, పోస్టేజి, ప్యాకింగ్ అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.

SULEKHA TRADERS.
WAT-7) .Beat No. 13. Aligarh

ఫోల్డింగ్ 50 షాట్ పిస్టల్

లైసెన్స్ అక్కరలేదు. అమెరికన్ మోడల్. దొంగలు, క్రూరమృగముల నుండి రక్షించుకోండి. ఉల్లాస ప్రయాణాలు, యాత్రలు, నాటకాలకు ప్రశస్తమైనది. ఆటోమేటిక్ 50 షాట్లు ఏర్పాటు గలదు తేలికైనది. ఇందు నుండి వెలువడు నిప్పురవ్వలు మిమ్ములను కాపాడును. ధర 50 షాట్లు జర్మన్ మోడల్ నెం. 99 రు.15/50. వి.పి.పి. చార్జీలు రు. 2/50. లెదర్ కేస్ రు.3/50. అదనపు షాట్లు 100కి రు. 5/-



JAPAN AGENCY (WAPT-15)
PHAPALA, ALIGARH.

ఉచితం ఉచితం

తెల్లమచ్చలు

(మిక్కిలి ఉపయోగకరమైనది)

తెల్ల మచ్చలు పోగొట్టుకొనుటకు, వ్యాధి యొక్క వివరములు మాకు వ్రాయవలెను. ఒక సారి ఉచితంగా 1000 మందికి పంప దలచియున్నాము. వెంటనే వ్రాయండి.

SHRI GIRJA AYURVED
BHAWAN (193)
P O Katrisarai (Gaya) (India)

పొగమంచు

ఒక్కసారైనా చూడగలనాండి?'...సుబ్బన్న దీనంగా అడిగాడు.

నేను వాస్తవికతలోకి తిరిగివచ్చాను. మనసుకు ధైర్యం చెప్పుకుని అతనితో ఆస్పత్రి డాక్టరుదగ్గరకు పరుగెత్తాను. అదృష్టం కొలదీ ఆయనకారు అక్కడేవుంది. డ్రైవరుకూడా వున్నాడు.

'మీరుకూడా రండి మేష్టారూ!...నాకు ఏమీ పాలుపోవటంలేదు' అన్నాడు సుబ్బన్న.

నాకాళ్లు రెండూ వణకాయి. నేలమీద ఎప్పుడు కూలిపోతానో అనిపించింది గోపాలం మృతశరీరాన్ని చూసేందుకు ఏముఖంతో వెళ్లను? అతన్ని ఆడిపోసుకున్నానుకాని, నిజంగా నేనే పిరికిపందను. తప్పుచేసిన మనసూ ముందుకు సాగనంది. ఎలాగో మనో ధైర్యాన్ని శరీరంలో బంధించి అతనిపక్కన కూర్చున్నాను... మళ్లీ అదేనవ్వు—

'సుబ్బన్న!...నామనసు ఏం బాగ లేదు— నేనురాలేను— అంటూ కారుదిగి అరుగుమీద కూలబడ్డాను.

సుబ్బన్న మాట్లాడలేదు. గ్రామంలో వుండే ఒకరిద్దరిని తోడుతీసుకుని కారులో బయలుదేరాడు.

నేను నా గదికి వెళ్ళి పడుకున్నాను. అన్నం సయించలేదు. విషం మింగినతరువాత మనిషి బతకటం అరుదు. చాలాలనుకున్న గోపాలం దారుణమైన, తిరుగులేని విషం తినుంటాడు. తనివితీర ఏడ్చాను, చక్కగా వ్యవసాయం చేస్తూ, నవీన పద్ధతుల్లో పంటలు పండించి, పెళ్ళాం పిల్లలతో హాయిగా వుంటూ, ఒకానొక రోజున ఎక్కువ పంటలు పండించినందుకు రాష్ట్రపతి మెప్పుపొందవలసిన గోపాలం?...తలచుకోడాని క్కూడా భయంగా వుంది. నా మూర్ఖత్వం వలన పెరిగి పెద్దదై, పుష్పించి, కాయలు కాచి, పళ్ళు రాల్చవలసిన మొక్కను మొదలంట నరికివేశాను. నా చేతులు రక్తసిక్తమైనట్టు బాధపడ్డాను.

ఆ సాయంత్రం పోస్టుమాన్ ఓ కవరిచ్చాడు. కవరుమీది దస్తూరీ చూసేసరికి గుండె గతుక్కుమంది. అది గోపాలం రాసింది. చించి చదివాను. తను మొదటి సంవత్సరం పరీక్షల్లో అయిదు సబ్జక్టుల్లో ఫెయిలయ్యాడట, అందుచేత, నేను విధించిన నిబంధన ప్రకారం తన ముఖం నాకు చూపించకూడదనుకున్నాడట. ఇంక ప్యాసు గగన కుసుమం కనక ఆత్మహత్య చేసుకుంటున్నానని, తనను క్షమించవలసిందని రాశాడు....అంతేకాదు – తను అర్ధసంవత్సరం పరీక్షలో ప్యాసైనట్టు నాతో చెప్పినది నిజంకాదు. అన్ని సబ్జక్టుల్లోనూ ఫెయిలయ్యాడు. ప్రిన్సిపాలు కూడా అతనికి చదువు రాదన్నారట—

ఇంతటి చిన్న విషయానికి, ప్రాణం తీసుకున్నాడంటే నమ్మలేకపోయాను. ఆ మర్నాడు ఆ వూరు విడిచిపెట్టేశాను. రెండు మూడు నెలల వరకూ కంటిమీద సరిగ్గా కునుకు వచ్చేదికాదు. బొంబాయి వచ్చి వుద్యోగంలో స్థిరపడ్డాక సుబ్బన్నకు రెండుమూడుత్తరాలు రాశాను. గోపాలం గురించి ప్రస్తావించాను...ఎందుకో గోపాలం బతికి బయటపడుంటాడని నాకో వెర్రి నమ్మకం...సుబ్బన్న నాకు జవాబు రాయలేదు. ఎలా రాస్తాడు?....హంతకులతో అతనికేంపని?.. గోపాలాన్ని మర్చిపోవటానికి ఇంకా ప్రయత్నిస్తూనే వున్నాను.

ఇప్పుడు తెలిసిందా? రవణను చదువుకోమని ఎందుకు బంవంతం పెట్టలేదో!'

'చిత్రమైన విద్యార్థి!' అంది శారద.

కాలింగ్‌బెల్ గణగణ మంది.

'నన్ను వేపుకుతినేందుకు మళ్ళీ వచ్చి పడినట్టున్నారు.' అని విసుక్కుంటూ తలుపు తీసింది.

మరుక్షణం చిరునవ్వుతో 'రండి' అని ఆహ్వానించింది.

నేను ఎదురుచూసిన అతిథి— కుమార్ వచ్చేశాడు.

కుమార్ మద్రాసులో—కంపెనీ మానేజరు. మా మిల్లులో వుత్పత్తి అయ్యే బట్టల విక్రయానికి ఏజన్సీ తీసుకునేందుకు వచ్చాడు. మద్రాసు రాష్ట్రానికంతా ఏజన్సీ తీసుకోబోతున్నాడు కనక, ఎన్నో విషయాలు మాట్లాడుకోవాలి. అందుకని ఇంటికిరమ్మని ఆహ్వానించాను.

కుమార్ నవ్వుతూ కరచాలనం చేశాడు.

'ఆలస్యమైంది ... క్షమించండి—' అని సోఫాలో కూర్చున్నాడు.

కుమార్ ఆరడుగుల మనిషి — టెరిలీన్ సూట్‌లో మంచి హ్యాండాగా వున్నాడు. కాని, అతని ముఖం ?...అవును...ఎక్కడో

చూసినట్టుంది. శారదను పరిచయం చేశాను. ఆ ముఖం?...మళ్ళీ అదే ప్రశ్న— మీసాల వెనక దాగిన ఆ నవ్వు ?...అమాయకంగా చూసే కళ్ళు ? నిజమే...అతనే అయుంటాడు...అసంభవం—అలా ఎన్నటికీ జరగదు. మనిషిని పోలిన మనుషులుంటారు. శారద నా ప్రవర్తనను చూసి కొంచెం కంగారు పడింది.

'ఐయామ్ సారీ మిస్టర్ శ్రీరాం!... మీకు వంటో బాగాలేనట్టుంది. మీకు శ్రమగా వుంటే, రేపో, లేక మరోనాడు వస్తాను' అన్నాడు కుమార్.

నా తెలివి తక్కువకు సిగ్గుపడ్డాను.

'అబ్బే !... అలాంటిదేమీ లేదండి. మిమ్మల్ని ఎక్కడో చూసినట్టు జ్ఞాపకం వస్తే ఆలోచిస్తూ వుండిపోయాను...క్షమించండి...కమాన్! ఫలహారం తీసుకోండి— మీరు కాఫీ తీసుకుంటారా?'

'బ్రతికించారు !... చూసినట్టుండటమే కాని, ఫలానా అని నిర్ణయించలేదు కదా!' అని కుమార్ విరగబడి నవ్వాడు.

తెర తొలగిపోయింది.. నా సందేహం తీరింది. లేచివెళ్ళి అమాంతంగా అతన్ని కావలించుకున్నాను.

'గోపాలం!...అవును...నువ్వు గోపాలమే ! ...నిస్సందేహంగా! శారీరకంగా నువ్వు మారినా, నీకళ్ళుమాత్రం మారలేదు.

గోపాలం—అదే కుమార్—నవ్వాడు.

'మేష్టారూ!...నన్ను క్షమించండి. ఇంత కాలం మీకు దూరంగా వుండి పోయాను మీ నిబంధన ప్రకారం మీకు నా ముఖం చూపించే అర్హత ఇప్పుడు వచ్చింది.! శారద అతనివంక ఆప్యాయంగా చూసింది.

'గోపాలం ! ... ఏమిటిదంతా? ... నువ్వు బతికున్నావంటే నమ్మలేక పోతున్నా... ఇదంతా ఎలా జరిగింది?'

అతను నిమిషంపాటు ఏదో ఆలోచిస్తున్న వాడిలా తలవంచుకున్నాడు. తరువాత నెమ్మదిగా వివరించాడు.

'మేష్టారూ! ... నేను ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించినమాట నిజం — అకదుక్కారణం మీకు రాసిన వుత్తరంలో వివరించాను— ఆ వుత్తరం మీకు అంది వుంటుందనుకుంటాను...తరువాత దేవుడి ఆయువలన ఎలాగో బతికి బయటపడ్డాను... ప్రిన్సిపాలుగారు నామీద జాలిపడి నన్ను ఆదుకోకపోతే పోలీసుల బారినుండి తప్పించుకునేవాడిని కాను...తీరిగ్గా కూర్చుని ఆలోచిస్తే నేనుచేసిన పనికి సిగ్గుపడక తప్పింది కాదు...అన్నింటికంటె, మీరు ఎంత బాధపడుంటారో తల్చుకునేసరికి ఏడుపాగిందికాదు......ఆనాటినుండి నా మనసు మార్చుకున్నాను. దృక్పథం మారింది. ఓవిధమైన ఆవేశం-వెర్రిపట్టుదల వచ్చాయి. మనిషి తల్చుకుంటే ఏ పనైనా సాధించగలడన్న నమ్మకం వచ్చింది. ఫస్ట్‌యియర్‌లో ఫెయిలైనా, ప్రిన్సిపాలు దయతల్చి నన్ను ప్రమోట్ చేశారు...ఆతరువాత రాత్రింబగళ్ళు కష్టపడి చదివాను బి.ఏ—ఎం.ఏ—ఎల్.ఎల్.బి. అన్నీ పూర్తిచేశాను. ప్రస్తుతం హైకోర్టులో లాయరుగా ప్రాక్టీసు చేస్తున్నాను.

ఉలిక్కిపడ్డాను.

'అదేమిటి?...నిన్న టెలిఫోన్ చేసినపుడు నీపేరు కుమారని, ఏజన్సీ తీసుకోటానికి వస్తున్నానని, అపాయింట్‌మెంట్ కావాలని అన్నావు...అంటే నువ్వు నేను ఎదురు చూస్తున్న కుమార్‌వి కాదన్నమాట...'

'నా మాటలు పూర్తిగా వినండి... మీ వూరువెళ్ళి, మీరు బొంబాయిలో వుంటున్నారని తెలుసుకున్నా—అడ్రసు తీసుకుని, మిమ్మల్ని చూసేందుకు బయలుదేరి వచ్చేశాను...ఈ దీర్ఘకాలం తరువాత మనం కలుసుకోటంతో నావల్ల వుండదనుకున్నారు కదా? ...అందుకే పేరు కూడా మార్చుకున్నాను.' అని నవ్వనారంభించాడు.

మేం కూడా అతనితో కలిశాం.

'ఏమిటా అల్లరి?' అంది గడియారం.

ఆరున్నరైంది.

'అయితే గోపాలం !...ఒకరికి ఇష్టంలేని పనిని వారిచేత బలవంతంగా చేయించటం సరేనంటావా?'

గోపాలం ఓక్షణం మౌనంగా వున్నాడు.

'ఆ సిద్ధాంతాన్ని జనరలైజ్ చెయ్యలేం —కాని అలాచేయటంవలన మేలు కలుగుతుందని, కొన్ని విషయాల ప్రాధాన్యతను బట్టి నిర్ణయాలే, చేయవచ్చు'—

'నువ్వు సైకాలజీకూడా నేర్చినట్టున్నావు' అంది శారద.

'శారదా!...రవణను నేను రమ్మన్నానని చెప్పు. అతనికి బ్రెయిన్‌వాష్ చెయ్యాలి.' అన్నాను.

శారద అర్థమైనట్టు నవ్వింది. ●